వ. అని కామం బనునది గోర్కి గావునఁ గోర్కి యొప్పమిం
చేటుపఱుపం దలంచి 7

తే. సొమ్ము గోరినయంతన సుఖము గలుగ
దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమె
కలిగనేని యనేకచింతల నొనర్చుఁ
జెడుట చావుతోఁ దుల్య మయ్యెడుమ యేల 8

వ. ఇచ్ఛానిరసనంబు సుఖం బని వెండియు 9

క. శోకశ్రమతృష్ణలకున్
నీకలిమియ మూల మగుట నీకగపడువాఁ
డేకర్తవ్యము గానం
డో కామమ! నిన్నుఁ దొఱఁగి యుండెద సుఖినై 10

క. నీ వాసపఱుప ధనములు
గావించెదఁ బో వినాశకముల నుడుపఁగా
నీవశమె కాన నీచెడు
తేవగపుం దేదు పెనుపకదే దైన్యంబున్ 11

చ. సులభమొ దుర్లభంబొ యని
చూడ నెఱుంగవు గన్నదానిపై
నలముదు కామమా! యిటుమ
లందఁగఁ జేయుదు నిందు టెమిటం
గలుగదు నీకు నీతెఱఁ గగాధ ర
సాతలభంగి నీవు స
న్నొప్పలమునఁ బోవ కొండి నినుఁ
బుచ్చెద బచ్చెనరూపుప కలన్. 12

చనుఁడు మహాో త్తమాంగకుఁడు
చారుసుసంగత పక్షసారమం
డనుఁడు పరిస్ఫురద్ద్యుతివి
డంబిత బాలదివాకరుండు లో
కనయనపర్వనిర్వహణ
కారి సుపర్ణుఁడు పుట్టె భూవరా !. 11

క ఆసమయంబున నరుణో
ద్భాసితగాత్రుండు దొలుత కోపట్టి యరుణుఁ డు
ల్లాసి యగుచు రవిపరిచ,
ర్యాసుఖ మెద గోరి చనియె కనం బరమేశిన్ 12

మ జననిం బాసి జనించునప్డ తనయి
చ్చం బక్షినాథుండునుం
జని పద్మోద్భవకల్పితంబు లగు భో
జ్యంబుల్ శరీరంబు వ
ర్ధన మొందింపఁగ సిద్ధసాధ్యగణముల్
దర్శ ముద్దు సేయంగ గ్రీ
డనలోలత్వమునం జరించుఁ బరితు
ష్టస్వాంతుఁ డై మెల్లడన్ 13

వ. అక్కాలంబున వినోదంబున కై యరిగి యొక్కయెడ. 14

సీ. చంచులఁ జిగురాకుఁ ద్రెంచియాడుచు నలి
నెలుఁగించుగండుఁగోకిలలసొంపు
నలరుఁదేనియ గ్రోలి కయన్నుసోలంబుల
మురియు తేఁటులకును క్రొత్తయింపు

పున నగయుం బ్రజ్వలించుచు,
ననలుఁడు హనుమంతునకు హిమాంశుం డయ్యెన్ 52

క. అనఘుఁడు వాలాగ్రంబున,
నాయతగతి మండుచున్న ॥ యయ్యనలము ప్రా
లేయకరాకృతి శీతల,
మై యుండుటకు నరుదు నొంది ॥ యనిలజుఁ డాత్మన్ 53

క. రాముని సత్త్వముచేనో,
భూమిజపాతివ్రత్యముచేనో ॥ పొందుగఁ బవనున్
ద్ధామున సహాయముననో,
నా మీఁదను స్నేహమున వీయఁ డనలతీవ్రశిఖల్ 54

వ. అనుచు సంతోషించి మహోత్సాహంబున 55

చ. పలువురు రక్కసుల్ బిగిచి
పట్టిన పాశము లెల్లఁ ద్రెంచి రోం
చలమున నయ్యంబుతో నెగసి
యార్చుచు గోపుర మెక్కి యచ్చటం
బలువిడి సూక్ష్మగాత్రుఁడయి
బంధము లన్నియు నూడ్చి యున్నతా
చలఘన దేహ మొప్పటవి
శాలముగా ధరియించి యేపునన్ 56

క. మును దోరణమునఁ బెట్టిన,
ఘనతరపరిఘంబు లీలఁ ॥ గ్రాలఁగఁ గేలం
గొని తనుఁ బట్టినదనుజుల,
మునుకొని పడి కేలఁ గూల ॥ మోఁది వధించెన్ 57

మనువంశనాథుని ౹ మనుజుఁగాఁదలఁపక
భూమినందన నిచ్చి ౹ పుచ్చ వైతి
రామునితోడివై ౹ రస్థితి నేప్రొద్దు
మాను మన్నను నీవు ౹ మానవైతి
తే నీతి హితములు సేకొన ౹ నేరవైతి,
తెలిపి చెప్పినఁ గ్రొవ్వునఁ ౹ దెలియ వైతి
చెడుట నిక్కువ మన్నను ౹ నుడుగ వైతి,
తెగువ నాగ్రహబుద్ధియు ౹ దింపవైతి 7

క పరకాంతలు తల్లులు గా,
నిరవారఁగఁ దలఁపకున్నఁ ౹ నిహాముం బరమ
దొరకొనున మేలు గలుగునె,
దొర యండ్రే వాని బుధులు ౹ దుష్టుం డన రే! 8

క ఘనతరదుర్జ్ఞానముచే,
ననయంబును గలుగునీస్వ ౹ యంకృతదోషం
బున నింత పుట్టె నేఁ జె,
ప్పినపలుకులు దప్పవయ్యెఁ ౹ బిదప నరసినన్ 9

క. అని శోకించుచుఁ దాలిమి,
మనమున నెలకొనమిఁ జేసి ౹ మానము దూలన్
ఘనమూర్ఛ మునుఁగుఁ దెలియక
దనుజేశుఁడు శోకవహ్ని ౹ తప్తాత్ముం డై. 10

క ఇనుఁడు ధరఁ బడియెఁ జంద్రుఁడు,
మునిఁగెం దిమిరమున నగ్ని ౹ మొగి హిమ మయ్యెన్
గనకాద్రి యొరఁగె ననుక్రియ,
దనుజాధిప ! పొలిసి తిట్లు ౹ దర్పము దూలన్ 11

లాపములఁ బ్రియము సలుపుచు,
నాపోవనియింపుసొంపు నభినవములుగన్ 4

వ. ఉన్నంత గోపవృద్ధు లందఱు నతనిం బరివేష్టించి యిష్ట
గోష్ఠిం దగిలి యిట్లనిరి 5

క. స్వాగతమే యాదవకుల
రాగవివర్ధన ! మహాత్మ ! శ్రీరామ ! సుఖశ్రీ
భాగి నిను నిపుడు గని సుఖ
భాగుల మే మైతి మెట్టిభాగ్యోదయమో ! 6

చ. తమతమజన్మదేశములు
తద్దయు రమ్యము లెట్టి ప్రాణిజా
తములకు నంట యిట్లగు గ
దా నిజ మయ్యె జగత్ప్రసిద్ధవి
క్రముఁడవు నీవు నీపనుపఁ
గాంచిన గోకుల మిచ్చి యిమ్మెయిన్
మమున్ గొనియాడ నింకఁ గడు
మాన్యుల మైతిమి దేవతాళికిన్ 7

సీ. చెనఁటి చాణూరముష్టికుల భంజించుట,
కంసుని బరిమార్చి కరి నడంచి
తనరుట శత్రునికేతంబ్రడిఁ బ్రతిష్ఠించు,
టబ్ధిలోఁ గమితోడికయాహవంబు
గోమంతనగమునక్రీ మెఱయంగ ను,
దాత్తదివ్యాయుధాకవాప్తిమహిమ
భూమీశ్వరులతోడికభూరిసంగ్రామంబు,
కరవీరవిభుని సృకగాలుఁ గూల్చు

తే. టర్థి మకుర కేతెంచుట యచటఁ జిత్ర
జయముఁ గ్రమ్మఱఁ గొనుట యాశ్రితశరణ నీవు
తమ్ముఁడును జరించినయద్భుతంపుఁ జరిత
మెన్నఁ గొనియాడ నెవ్వరి కిష్ట మేము 8

కం. ఈవసుమతి యంతయు నిటు,
మీవలనఁ బ్రతిష్ఠ నడచె మీవా రగువా
రేవారు నారు కల్యా,
ణావాసులు దార యగుట యరిదియె యనఘా! 9

చ. అన విని రాముఁ డిట్లనియె
నక్కట యిట్టి తనస నేల మీరు గా
రన్నెటియఁ బెంపఁగాఁ బెరిఁగి
మీచిరశిక్షఁ బరించి మీగృహం
బున సరసాన్నము ల్గుడిచి
బుద్ధిఁ దనర్చినమాకు నెందు శో
భన మగు సామి సంపదయము
బాంధవు లెవ్వరు మిమ్ముఁ బోలఁగన్ 10

కం. రాచసిరి యుండియు నృద,
యాచవికిం జొరదు నాకు హారిక నిచట శా
ల్యాచరణముల్ మక్కున,
యేచందంబులను మఱి యెన్నఁడు రామిన్ 11

వ. అనిన సంతసిల్లి వారందఱు నతని నభినందించి మాధుర్య హృద్యంబులగు మద్యంబులును, సమధికాపేక్ష్యంబులగు భక్ష్యంబులును, భావానురూపంబులగు ననులేపంబులును, చేతోవిలోచనకల్యంబు లగు మాల్యంబులును, ననేకంబు

లోకల్యాణమూర్తికి సమర్పించినం బ్రీతుండై వివిక్తంబు
రమణీయంబు నగు ప్రదేశంబున 12

ఉ. గోపిక లందియీఁ బసిఁడి
కోర నుదారసుగంధిశీధు వి
చ్ఛాపరిపూర్తిగాఁ గొని వె
సం గడు నుగ్గడువై మదంబు స
వ్యాపకభంగి నంగము స
మస్తము ఘూర్ణన మందఁ జేయను
ద్దీపిత మైన మోహము మ
దిం బరతంత్రత యావహింపఁగన్. 13

సీ. కనకపుబ్రమోకుచఁ గడన రెమసురదంతి,
మాడ్కి నుత్ఫుల్లదాకమమున నమరి
బిందువెన్నెల పస్వఁ గెలయుక్కైలాసప్రి,
తెలుఁగుఁ జాదనగదీప్తి మెఱసి
చలదుల్క మగుశిరగజ్జలదంబుక్రియఁ జేక,
కుండలమణిదీప్తిఁ గొమరు మిగిలి
ఘనభోగియుక్తమై తనరుపటీరంబు,
గతిఁ జేతిహాలముఁ గనతిశయిల్లి

తే. తారకలలోఁ గలుఁకవిస్ఫురఁ డగుచు
నలరుపూర్ణేందువిధమునఁ దనతినపిండు
వడమ నీలాంబరద్యుతిఁ బెడఁగు గాఁగ
నధికధవళంగరుచి నొప్పె నవ్విభుండు. 14

బ్రగుణవిభూతిఁ బెంపెసఁగు
బ్రహ్మశిరం బనునాయకంబు న
న్నగధరుమీఁద నేయ గగ
నంబున నిండె సురార్తనాదముల్ 5

మ. హరి యాలోన నరూపహంతాత్ముఁ డయి స
ర్వాస్త్రానమర్ద క్రియా
పరుషోపక్రమమైన చక్రము నతి
స్పర్థం బ్రయోగింపఁ ద
త్పరిపాతంబునఁ షణ్ముఖాంబకము ని
ష్ఫలాస్త్రప్రభాజాలమై
పరమక్లీబత నొందె మేఘునటుల
ప్రచ్ఛన్నసూర్యాకృతి 6

గీ. బ్రహ్మశిర మివ్విధంబునఁ బ్రతిహతంబు
భాన మగుటయు నగ్నినేత్రభవుఁడు మఱియుఁ
దనకుఁ బ్రియసాహసున బాణుకొఱకు శక్తి,
వైచెఁ దడయక హరిఁ గూల్పఁ గిన్కఁ బేర్చి 7

మ. చలదుల్కానలిమాడ్కి నంకుశశిఖా
జ్వాలాకరాళాకృతిన్
గలఘంటారతి భ్రమోయ దిగ్గగనభా
గం బెల్ల నొక్కంతియై
వెలుఁగ న్వచ్చుతిదస్త్రముం దివి సు
ల్వీక్షించి విభ్రాంతులై
జలజాక్షుదెస న్నిరాశులయి చే
ష్టల్దక్కి రత్యంతమున్ 8

హాలికుఁడు - (హాలము-నాఁగలి కలవాఁడు) = వ్యవసాయదారుఁడు
ఓజ = క్రమము
సీర+అగ్ర = నాఁగటికొన
ఝంతులు = జంతువులు - 'వు' లోపము
దోషజ్ఞ! = పండితుఁడా!
ఊహింపుము + అ = సంప్రార్థనార్థకము
దేహయాత్ర జీవయాత్ర = పొట్టపోసికొనుట, మనుగడ,
తారు-మా-తమరు, తాము
తొడరు = సంభవించు
నిపీడనము = మిక్కిలి బాధించుట (త్రుంచుట కోయుట మొ)
ఎడ = దూరము - నానా, సమయము, స్థలము అందు (ఉదా-
నాయెడన్ )
దురవబోధంబు = దుః+అవబోధము = దురవగాహము తెలి
య రానిది

---

5 ఉత్తరసారథ్యము.

[పాండవు లజ్ఞాతవాసకాలమున విరాటునిపురి నున్నవారని, యుం
డిరేని విరటునికిఁ దోడుపడుదు రని, బయలుపడుదురేని సమయభంగ
ము చేయ వగునని, యెంచి విరటుని పశుగణములను బట్టుటకు ముందుగ
దక్షిణమునకు సుశర్మను బంపి యోధుల నెల్లర రానిచ్చి పిమ్మట
నుత్తరగోగ్రహణమునకై దుర్యోధనాదు లెల్లరు రాఁగా వారి నెదు
ర్కొనుటకై యుత్తరుఁడు పోఁదలఁచినప్పటికథ యిది ]

93 ఈప్రశస్తపద్యమున, (1ప) కౌరవసైన్యము నడచున్నప్పటిచప్పుడు వీరశృంగా
రముల సమ్మేళనము దెలుపు చున్నది. అందున్నచ్ఛనిచోటు లాకుఁదోంప
ములవలెను, ఎఱ్ఱనిచోట్లను, చిగుళ్లవలెను, తెల్లనిచోట్లఁ బూఁబొదలవలెను

ఈ పద్యమున, గరుడుని యంగసౌష్ఠవము అచ్చున గుద్ది నట్లు పొడ కట్టు చున్నది. (11 ప)

అరుణుడు = ఇతఁడే యనూరుడు,

ఇతఁడు సూర్యసారథి యయ్యె

తన యిచ్ఛ—స్వేచ్ఛ (తత్స)

చంచువు = పక్షిముక్కు (15 ప)

సోలము = మత్తు, చొక్కు

తరఁగ = అల (తరంగశబ్దభవము)

పదుపు - రూ - పదువు = గుంపు (తిర్యక్సమూహము)

నడబెడఁగు = నడక సొగసు

వన సౌందర్య మిందు వర్ణితము

'ఓ' సందేహార్థకము - అలం-ఉత్ప్రేక్ష (17 ప)

మనోజ్ఞ సితచ్ఛవి = అందమైన తెల్లరంగు

కరువు = మూస లోహాదులు కరఁగి పోయుటకు నడుమ సందుంచి కట్టిన మట్టిదిమ్మ

గండరువు=పడియచ్చు కరువు

దవు దవ్వులఁ-రూ-దవ్వుదవ్వులన్, దాఁదవ్వులన్, దాదాలఁ

కడు దూరమున (ఆమ్రేడితము)

చారులోచనలు=చక్కని కన్నులు గలవారు (సుందరులు)

ఉచ్చైశ్శ్రవము - వ్యు - పెద్ద చెవులుగలది

తెల్లగుఱ్ఱము - పాలసముద్రమునఁ బుట్టినది

అపరాంగము = వెనుకప్రక్క, పిఱుంద

నీలిమ = నైల్యము

120 నవ్వులకుఁ+ఆడిలివి+ఓ=పరిహాసమున కుటిలివో; నీదుచూపు నకుఁ బోలినభంగిరయు=నీదృష్టికె యట్లున్నదో! (20 ప)

